# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## ములుగు

## జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023

MULUGU
JAYASHANKAR BHUPALPALLY

పేజీలు PAGES : 12


## గ్యారెంటీ, వారెంటీ లేని కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దు

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్‌ను నమ్మితే ప్రజలకు కన్నీళ్లే మిగులుతయ్
- మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు
- కాటారంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం
- అర్హులందరికీ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాదే..
- మల్హర్ మండలం తాడిచర్లలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం

8



మహదేవపూర్: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు, శ్రీహర్షిణి



### కేసీఆర్ సారే మల్ల రావాలె

సీఎం కేసీఆర్ సార్‌కు రైతుల కష్టాలు తెలుసు. మేము అడగకుండానే పెట్టుబడి పైసలు ఇచ్చుకుంట అత్తాండు. ఆ డబ్బులు చానా పనికత్తానయ్. ఎనకట పెట్టుబడి పైసల కోసం అప్పులు చేసేందుకు వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగేటోళ్లం. ఎక్కడా దొరక్కపోతే బంగారం కుదువ పెట్టి అప్పు తెచ్చుకునేటోళ్లం. ఇప్పుడు ఆ బాధ లేదు. పంట ఏసే టైంకు అకౌంట్ల పైసలు పడ్తానయి. ఇప్పుడు ఆ పైసలను పెంచుతరట. ఇంతకంటే మంచి ప్రభుత్వం ఎక్కడున్నది. మాకింత సాయం ఎవలు చేసిల్లు. మల్లా కేసీఆర్ సారే రావాలె.

– సుంకె కృష్ణమూర్తి, మహదేవపూర్ మండల కేంద్రం

కష్ట కాలంలో పార్టీని కాపాడుకున్నవారిపైనే కాంగ్రెస్ అధిష్టానం భస్మాసుర 'హస్తం' పెట్టిందని ఆ పార్టీ టికెట్ ఆశించి భంగపడినవారిలో అసంతృప్తి భగ్గుమంటున్నది. ఎప్పటినుంచో ఉన్నవాళ్లను కాదని, నిన్నమొన్న చేరిన వారికి టికెట్లు ఎలా ఇస్తారంటూ తీవ్రస్థాయిలో అసమ్మతి రేగుతున్నది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటన అనంతరం ఎక్కువ స్థానాల్లో కలకలం రేగింది. నిరసనలు, నినాదాలు, వ్యతిరేక నిర్ణయాలు, రాజీనామాలు కొనసాగుతున్నాయి. '24గంటల్లోగా టికెట్ కేటాయించకుంటే తాడోపేడో తేల్చుకుంటాం.. అవసరమైతే స్వతంత్రంగా బరిలోకి దిగుతా'మని అల్టిమేటం జారీ చేసేదాకా పరిస్థితి వెళ్లింది..

- వరంగల్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# కాపాడుకున్నోళ్లపై భస్మాసుర హస్తం

- మధ్య పేజీలో

### సీనియర్లను కాదని కొత్తవాళ్లకు పీఠం

- టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసమ్మతి సెగలు
- పరకాలలో ఇనగాల.. పశ్చిమంలో జంగా ఫైర్
- అనుచరులతో మీటింగులు.. సొంతంగా పోటీకి అడుగులు
- ఇనగాల ఇంటికి వెళ్లిన రేవూరి.. కలిసేందుకు నిరాకరించిన వెంకట్రాంరెడ్డి
- రేవూరికి వ్యతిరేకంగా ఇనగాల అనుచరుల నినాదాలు
- అధిష్టానం తరఫున వెళ్లిన స్వర్ణ, నాయిని
- హుస్నాబాద్‌ను పొరుగోళ్లకు ఇస్తారా అంటూ అల్గిరెడ్డి ఆగ్రహం
- బీసీలకు మొండి 'చెయ్యి'పై కేయూ విద్యార్థుల మండిపాటు





# మరింత సాయం

### రైతులకు అండగా రైతుబంధు

2

- పెరగనున్న పంట పెట్టుబడి సాయం
- రూ. 10వేల నుంచి రూ.16వేలకు పెంచనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటన
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అన్నదాతల హర్షం
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,19,784 మంది రైతులకు లబ్ధి

*స్వరాష్ట్రంలో రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తూ వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ పండుగలా చేశారు. 24గంటల కరెంట్ సరఫరాతోపాటు పంట వేసుకునేందుకు రైతుబంధు పథకం కింద ఏటా రూ. 10వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నారు. దీంతో వడ్డీ వ్యాపారుల నుంచి విముక్తి లభించగా రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. ఇక నుంచి రైతుబంధు నగదును రూ. 16వేలకు పెంచనున్నట్లు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రైతుబంధు పెట్టుబడి సాయాన్ని పెంచుతున్నారని అన్నదాతలు సంబురపడుతున్నారు. మల్లా కేసీఆర్ సారే రావాలని అంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1,19,784 మంది రైతులకు మరింత లబ్ధి చేకూరనున్నది.*

*- జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ)*



వెంకటాపూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం
- కాంగ్రెస్ గ్యారెంటీ లేని వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు
- రైతుబంధును ఆపాలన్న వారిని తరిమి కొట్టండి
- పేదింటి ఆడబిడ్డను.. ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా..
- అవకాశమిచ్చి అభివృద్ధికి పట్టం కట్టండి
- ములుగు బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- వెంకటాపూర్‌లో బంజారాల ఆత్మీయ సమ్మేళనం
- మల్లూరు ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు

8లో